# నేటి తెలుగు

స్వరూప సంగ్రహం

కె.కె. రంగనాథాచార్యులు

ఎమెస్కో

# అనుక్రమం


| | | |
|---|---|---|
| | లిప్యంతరణం | 6 |
| 1. | వర్ణాలు | 7 |
| 2. | సంధి | 13 |
| 3. | నామవాచకాలు | 18 |
| 4. | సర్వనామాలు | 36 |
| 5. | సంఖ్యా వాచకాలు | 39 |
| 6. | విశేషణాలు | 41 |
| 7. | క్రియా విశేషణాలు | 48 |
| 8. | క్రియలు | 51 |
| 9. | అపదాలు | 70 |
| 10. | వాక్యం | 73 |
| | సంకేత పదపట్టిక | 89 |

# లిప్యంతరణం

# (Transliteration)

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అ | a | ఒ | o | ఞ | ñ | భ | bh |
| ఆ | ā | ఓ | ō | ట | ṭ | మ | m |
| ఇ | i | ఔ | a̯u | ఠ | ṭh | య | y |
| ఈ | ī | [ం] | ṃ | డ | ḍ | ర | r |
| ఉ | u | [ః] | ḥ | ఢ | ḍh | ఱ | r̲ |
| ఊ | ū | క | k | ణ | ṇ | ల | l |
| ఋ | ṛ | ఖ | kh | త | t | ళ | ḷ |
| ౠ | ṝ | గ | g | థ | th | వ | w |
| ఌ | ḷ | ఘ | gh | ద | d | ఫ఼ | f |
| ౡ | ḹ | ఙ | ṅ | ధ | dh | శ | ś |
| ఎ | e | చ | c | న | n | ష | ṣ |
| ఏ | ē | ఛ | ch | ప | p | స | s |
| <u>ఏ</u> | æ | జ | j | ఫ | ph | హ | h |
| ఐ | a̯i | ఝ | jh | బ | b | | |

# వర్ణాలు

**1.0** ఆధునిక తెలుగుభాషలో వర్ణాలను కిందిపట్టికలో గుర్తించవచ్చు

**అచ్చులు**

| | తాలవ్య | కంఠ్య | ఓష్ఠ్య |
|---|---|---|---|
| సంవృతం | ఇ ఈ | | ఉ ఊ |
| అర్ధసంవృతం | ఎ ఏ | | ఒ ఓ |
| అర్ధ వివృతం | (ఏ) | | |
| వివృతం | | అ ఆ | |

(వీటితోపాటు ఐ, ఔ, ఋ లను కూడా చేర్చవచ్చు)

**హల్లులు**

| ప్రయత్నం | | స్థాన కరణాలు | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | | ఓష్ఠ్యం | దంత్యం | దంతమూలీయం | తాలవ్యం | మూర్ధన్యం | కంఠ్యం | కాకుమూలీయం |
| స్పర్శం | | శ్వా నా | శ్వా నా | శ్వా నా | శ్వా నా | శ్వా నా | శ్వా నా | శ్వా నా |
| | అప్రా | ప బ | త ద | | | ట డ | క గ | |
| | మప్రా | ఫ భ | థ ధ | | | ఠ ఢ | ఖ ఘ | |
| స్పృష్టోష్మం | అప్రా | | | | చ జ | | | |
| | మప్రా | | | | ఛ ఝ | | | |
| ఊష్మం | | ఫ఼ | | స | శ | ష | | హ |
| అనునాసికం | | మ | | న | ఞ | ణ | | |
| పార్శ్వికం | | | | ల | | ళ | | |
| కంపితం | | | | ర | | | | |
| అంతస్థం | | వ | | | య | | | |

శ్వా = శ్వాసం (పరుషం); నా = నాదం (సరళం); అప్రా = అల్పప్రాణం (ఒత్తులేనిది); మప్రా = మహాప్రాణం (ఒత్తి ఉచ్చరించేది)

**1.1.** తెలుగు పదాలలో ఐ-అయ్ లకు, ఔ – అవ్ లకు భేదం లేదు. లేఖనంలో వీటిని పర్యాయంగా వాడడం జరుగుతున్నది. సంస్కృతంలో ఈ పర్యాయత లేదు. ఉదా: ఐశ్వర్యం, ఔషధం.

సంస్కృతంలోని అచ్చులు ఋ, ౠ, ఌ, ౡ లలో ఒక్క ఋ మాత్రమే తెలుగులో ప్రచురంగా కనిపిస్తుంది. ఉదా: ఋషి, ఋణం, ఋతువు. పత్రికలలో ఋ కి బదులుగా ఉచ్చారణను అనుసరించి రు ని రాస్తున్నారు. ఉదా: రుషి, రుణం, రుతువు. కాని వృక్షం, తృష్ణ, కృష్ణ మొదలైన విధంగా ఋ గుణింతాన్ని మాత్రం ఉపయోగిస్తున్నారు. ఈ లేఖన భేదాన్ని క్రమంగా తొలగించుకోవలసి ఉంది. సంస్కృతంలో ౠ పితౄన్, ధాతౄణాం వంటి ఋకారాంత శబ్దాల బహువచన రూపాలలోను, కొన్ని సంధులలోను కనిపిస్తుంది. భిన్న అర్థాలలో ౠ అన్న ఏకాక్షర పదం కనిపిస్తుంది. అవి యథాతథంగా తెలుగులో చొరవు. ఌ కౢప్త వంటి పరిమిత పదాలలో కనిపిస్తుంది. ఉచ్చారణను అనుసరించి క్లుప్త అని రాయవచ్చు. ౡ ప్రయోగం సంస్కృతంలో కూడా సుమారుగా లేదనే చెప్పాలి.

ఆధునిక తెలుగులో ఇంగ్లీషు నుంచి చేరిన bank, cash, bat, land వంటి పదాలలో అచ్చు అర్ధవివృత ఏ . దీని ఉచ్చారణ ఏ కంటే కాస్త నిమ్నంగా, ఏ, ఆ లకు మధ్యగా ఉంటుంది. ధ్వని లిపిలో æ దీనికి గుర్తు. పై పదాలను బ్యాంక్, క్యాష్/కేష్, బ్యాట్/బేట్, ల్యాండ్/లాండ్ అని రకరకాలుగా రాయడం ఉంది. ప్రస్తుతం పత్రికలలో ఇటువంటి పదాల లేఖనాన్ని సాధారణీకరించి ల్యాండ్, బ్యాట్, క్యాంపస్, ర్యాంక్ మొదలైన విధంగా యా తోనే రాస్తున్నారు. æ ఉచ్చారణకు యా లేఖనాన్ని స్థిరీకరించారన్నమాట. ఈ ఉచ్చారణ తెలుగులో కూడా ఉంది. తెలుగు పదాలలో రెండవ అక్షరంలో అచ్చు అ అయితే పూర్వాక్షరంలోని ఏ నిమ్నంగా పలుకుతుంది. క్రీ.శ. 15, 16వ శతాబ్దుల నుంచి వ్యావహారిక తెలుగు వచనంలో, కైఫియత్తులలో వ్యాళ, ప్యాట, ల్యాక, ప్యారను వంటి లేఖనాలు కనిపిస్తాయి. అవి వేళ, పేట, లేక, పేరను లలో నిమ్న ఏ ఉచ్చారణను సూచిస్తూ ఉండవచ్చు. కొందరు